DD9 వార్త
తెలుగు దినపత్రిక
ఆదివారం, అక్టోబర్ 26, 2025

## సెక్రటియేట్ వేదికగానే
# కుంభకోణం!

- మంత్రి పేషీ అడ్డాగానే నడుస్తోంది
- అన్నతమ్ముళ్లు ఆఫీస్‌లు ఏర్పాటు చేసి వసూళ్లు
- ఇంత పెద్ద స్కాంపై మీడియా స్పందించక పోవడం విచారకరం
- మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్

3 లో





# నీడను వీడి నికార్సైన రాజకీయం

- ఆరంభానికి ముందే మేధో మధనం
- నాలుగు స్థంభాలాటను వీడి..జనం బాటను పట్టి
- ప్రజల నాడిని తెలుసుకునే దిశగా
- ప్రణాళిక బద్ధమైన కార్యాచరణతో
- స్వతంత్ర రాజకీయాలకు శ్రీకారం చుట్టే దిశగా
- అడుగుజాడలు విడిచి ప్రజా ఆశీస్సులే ప్రామాణికంగా
- నిశ్శబ్ద యుద్ధం.. కవితక్క రాజకీయపయనం

## కల్వకుంట్ల ట్యాగ్ నుండి కవిత బ్రాండ్ వైపుగా..



నాలుగు స్తంభాలాటను వీడి స్వతహాగా బ్రాండ్ ఇమేజ్ ను సంపాదించుకునే దిశగా ఆమె పయనం సాగుతోందా..? నీడలు అడుగుజాడలకు దూరంగా నూతన రాజకీయ ప్రస్థానానికి శ్రీకారం చుట్టే దిశగా అడుగులు వేస్తోందా..? కల్వకుంట్ల ట్యాగ్ ను వదిలి కవిత బ్రాండ్ ఇమేజ్ ను క్రియేట్ చేసేందుకు ఒక ప్రణాళిక బద్ధమైన ప్రస్థానాన్ని ఆమె ప్రారంభించిందా...? వంచనతో గెంటివేయబడ్డా ఆ అవమానాన్ని అధిరోహించే దిశగా అడుగులు వేస్తోందా...? సొంతింటి నయవంచనకు కృంగిపోకుండా తనకంటూ ఓ ప్రత్యేకమైన రాజకీయ వ్యవస్థను రూపొందించుకునే దిశగా తన పయనాన్ని ప్రారంభించిందా..? లాంటి అనేకమైన ప్రశ్నలు ప్రస్తుతం తెలంగాణలో చర్చ నీ యాంశంగా మారాయి. కెసిఆర్ కూతురిగా తెలంగాణ పోరాటంలో స్త్రీ ఉద్యమ శక్తిగా బి ఆర్ ఎస్ పార్టీలో క్రియాశీలకమైన నాయకురాలుగా పేరు తెచ్చుకున్న కవిత కన్నవాళ్ళు నా"అన్న వాళ్లు చేతుల్లో రాజకీయంగా అణ గదొక్కబడి అవమానాలను ఎదుర్కొని వాటిని అధిగమించే దిశగా స్వయం రాజకీయాలు చేసేందుకు వేస్తున్న అడుగులు రాష్ట్ర రాజకీయాల్లో నూతనత్వ పోకడలకు నాంది పలకబోతున్నాయని అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. తండ్రితో సమానంగా తెలంగాణ రాష్ట్ర సాధన పోరాటంలో ఉవ్వెత్తున ఉద్యమించిన కవిత టిఆర్ఎస్ పార్టీలోని సొంతింటి కుంపటి కుట్రలో బలైపోయింది. పార్టీలో ఆమెకు వస్తున్న ప్రత్యేకమైన చరిష్మాకు కల్వకుంట్ల వారసులకు కన్నుకుట్టి ఆమెపై పగ పట్టినట్లు గానే పార్టీ నుండి పంపివేసే కుట్రలకు శ్రీకారం చుట్టి ఆ దిశగా చేసిన కుయుక్తులు కవిత కన్నీటికి కారణమయ్యాయి. ఆ కన్నీరునే కసిగా మార్చుకున్న ఆమె తెలంగాణ రాజకీయ ముఖచిత్రంలో తనకంటూ ఓ ప్రత్యేకమైన స్థానాన్ని సుస్థిరపర చుకునే దిశగా జనం బాట ద్వారా రాజకీయ ప్రత్యర్థులపై వేటకు రంగం సిద్ధం చేసుకుంటుంది. - డిడి 9 వార్త, తెలంగాణ స్టేట్ బ్యూరో

2 లో



4 లో

రామప్ప శిల్ప కళా
## నైపుణ్యం అద్భుతం

త్రిపుర ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్ చైర్మన్ హేమంత్ వర్మ

నాగులమ్మ ఆలయంలో
## నాగుల చవితి శోభ

- భక్తి శ్రద్ధలతో నాగులమ్మ పుట్టకు పాలు పోసి పూజలు చేసిన మహిళలు



3 లో




## ర్యాగ్ పిక్కర్ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలి

- డిప్యూటీ కమిషనర్ కార్మికుల పట్ల దురుసు ప్రవర్తన మార్చుకోకుంటే తీవ్ర పరిణమాలు తప్పవు
- ర్యాగ్ పిక్కర్‌లకు కనీస వేతనం రూ.26,000 ఇవ్వాలని డిమాండ్
- అధికార పార్టీకి అనుకూలంగా పనిచేసే కమిషనర్ కాదు – ప్రజలకు సేవ చేసే కమిషనర్ కావాలి!

4 లో



# నీడను వీడి నికార్సైన రాజకీయం

## కల్వకుంట్ల ట్యాగ్ నుండి కవిత బ్రాండ్ వైపుగా..



- ఆరంభానికి ముందే మేధో మధనం
- నాలుగు స్థంభాలాటను వీడి..జనం బాటను పట్టి
- ప్రజల నాడిని తెలుసుకునే దిశగా
- ప్రణాళిక బద్ధమైన కార్యాచరణతో
- స్వతంత్ర రాజకీయాలకు శ్రీకారం చుట్టే దిశగా
- అడుగుజాడలు విడిచి ప్రజా ఆశీస్సులే ప్రామాణికంగా
- నిశ్శబ్ద యుద్ధం.. కవితక్క రాజకీయపయనం



**డిడి 9 వార్త తెలంగాణ స్టేట్ బ్యూరో**

ఓవైపు జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలు... మరోవైపు బీసీ రిజర్వేషన్ల వివాదాలు.. వంటి వాడి వేడి చర్చలను సైతం అధిగమిస్తూ తెలంగాణలో జాగృతి వ్యవస్థాపకురాలు కవిత నూతన రాజకీయ వ్యవస్థకు సంబంధించిన రూపకల్పన కార్యాచరణ అంశం తెలంగాణలో హాట్ టాపిక్ గా మారిపోయింది. బి ఆర్ ఎస్ లో ఒక కీలకమైన నేతగా ఆ పార్టీలో ప్రత్యేకమైన వ్యక్తిగా చలామణి అవుతూ వస్తున్న కవిత రాజకీయ ఎదుగుదలను కట్టడి చేసేందుకు పుట్టింటి నుండి జరిగిన కుతంత్రం ఆమె నూతన రాజకీయ ప్రస్థానానికి నాంది పలికింది. టిఆర్ఎస్ పార్టీలోని లోపాలను కుండబద్దల కొట్టినట్లు గా బహిర్గతం చేసి ఆ పార్టీలోని ఊసరవెల్లి నేతలపై నేరుగా విమర్శనా బాణాలను సంధించిన ఆమెపై కారు పార్టీ కనికరమైన చూపకుండా కక్ష సాధింపు దోరణిలో సస్పెన్షన్ వేటు వేశారు. తనపై విధించబడిన సస్పెన్షన్ వేటును లైట్ గా తీసుకున్న ఆమె సమరానికి సై అన్నట్టుగా టిఆర్ఎస్ పార్టీకి సంబంధించిన సంక్రమించిన ఎమ్మెల్సీ పదవిని ఇతరత్రా హోదాలను తృణప్రాయంగా విడిచి స్వయం రాజకీయ వ్యవస్థాపన దిశగా వేస్తున్నా అడుగులు ప్రత్యర్థులను అయోమయానికి గురిచేస్తున్నాయి. ఇంతకాలం తండ్రి నీడలో ఆయన అడుగుజాడల్లో రాజకీయాలు చేస్తూ వచ్చిన కవిత ఇకపై వాటికి దూరంగా ఉంటూ రాజకీయంగా ఎదిగేందుకు ప్రత్యామ్నాయ మార్గాల వైపు పయనిస్తున్నారు. అందులో భాగంగానే జాగృతి పేరుతో జనం బాట పట్టారు. టిఆర్ఎస్ పార్టీలో కవితకు జరిగిన అవమానంపై రాష్ట్రవ్యాప్తంగా చర్చలు జరిగిన నేపథ్యంలో స్వయంగా ఆమె జనం దగ్గరికి వెళ్తుండటం ఆసక్తికరంగా మారింది. తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నప్పటికీ క్యాటగిరిలో వారీగా అనేక వర్గాలు పూర్తిస్థాయిలో సంతృప్తిగా లేరని విషయాన్ని విశ్లేషణాత్మకంగా గ్రహించిన కవిత ఆయా వర్గాల వారిని కలిసి వారి సమస్యలను తెలుసుకునే దిశగా ప్రారంభించిన యాత్ర ఇప్పుడు తెలంగాణలో ఓ ప్రత్యేకమైన అంశంగా మారిపోయింది.

### ప్రజా సమస్యలపై పోరుకు సై...

కవితను పార్టీని సస్పెండ్ చేస్తూ బి ఆర్ ఎస్ తీసుకున్న నిర్ణయం తర్వాత కారు పార్టీలో ఓ రకమైన నిర్లిప్తత నెలకొనగా కవిత మాత్రం రెట్టించిన ఉత్సాహంతో ప్రజా సమస్యల పోరువైపు మొగ్గు చూపుతుంది. గులాబీ పార్టీలో ఆమె ఎదుగుదలే ఆమెకు శాపంగా మారిన నేపథ్యంలో ప్రత్యామ్నాయ రాజకీయ శక్తిగా ఎదిగేందుకు జాగృతిని వేదికగా చేసుకొని తన కార్యాచరణకు ఆమె శ్రీకారం చుట్టారు. తెలంగాణ వ్యాప్తంగా వివిధ వర్గాల ప్రజల్లో నెలకొని ఉన్న నైరాశ్యాన్ని తెలుసుకోవడం ద్వారా ఓవైపు ప్రజలకు దగ్గరవుతూనే మరోవైపు సమస్యల పట్ల అధ్యయనం చేసేందుకు జనం బాట పట్టారు. నికార్సైన రాజకీయాలను పరిచయం చేసే దిశగా కవిత ఒక వ్యూహాత్మకమైన ప్రణాళిక బద్ధమైన కార్యాచరణతో వేస్తున్న అడుగులు రాష్ట్ర రాజకీయాల్లో సరికొత్త చర్చలకు నాంది పలుకుతున్నాయి. సస్పెన్షన్ వేటుపట్ల కృంగిపోకుండా సరికొత్త వ్యూహరచనలతో నూతన రాజకీయ పోకడలను ప్రజలకు పరిచయం చేసే దిశగా కవిత చేస్తున్న ప్రయత్నాలు ప్రత్యర్థులను సైతం ఆలోచనలో పడేశాయి. ప్రజా సమస్యలను పట్టించుకోని ప్రభుత్వాన్ని నిలదీయడమే కాకుండా ప్రతిపక్షాల వైఫల్యాలను సైతం ప్రశ్నించే దిశగా ముందుకు సాగుతున్న ఆమె రాష్ట్రవ్యాప్తంగా ఉన్న వివిధ వర్గాల సమస్యలపై అధ్యయనం చేసేందుకు జనం బాట కార్యక్రమాన్ని వేదికగా మార్చుకున్నారు. ఒక స్వయం ప్రతిపత్తి తో కూడిన రాజకీయ సామ్రాజ్యాన్ని ఏర్పాటు చేసుకునేందుకు ఖచ్చితమైన మార్గాన్ని ఎంచుకున్న ఆమె ప్రజా సమస్యలే ప్రామాణికంగా వాటి పరిష్కారమే పరమావధిగా పనిచేసేందుకు తన రాజకీయ ప్రస్తానానికి ముందే ప్రజలతో మమేకమవుతూ పోతున్నారు.





# శ్రీ నాగులమ్మ ఆలయం లో నాగుల చవితి శోభ

- **భక్తి శ్రద్ధలతో నాగులమ్మ పుట్టకు పాలు పోసి పూజలు చేసిన మహిళలు**
- **చుట్టుపక్కల గ్రామల నుండి పెద్ద సంఖ్యలో ఆలయానికి పోటెత్తిన భక్తులు**

**మంగపేట, అక్టోబర్ 24డీడీ9వార్త**

మంగపేట మండలం వాగొడ్డుగూడెం గ్రామపంచాయతీ పరిధి లో గల లక్ష్మీ నర్సాపూర్ గ్రామం లో వెలిసిన శ్రీ నాగులమ్మ ఆలయం లో శనివారం నాగులచవితి వేడుకలు ఘనం గా జరిగాయి.నాగుల చవితి పండగ ను పురస్కరించుకుని భక్తులు తెల్లవారుజామునుండే ఆలయానికి చేరుకుని భక్తిశ్రద్ధలతో ఆలయ ప్రాంగణం లో ఉన్న శ్రీ నాగులమ్మ పుట్టకు ,కంకనాగుల పుట్టకు ప్రత్యేక పూజలు చేసి పాలు,పండ్లు, గ్రుడ్లు,రకరకాల పిండి వంటల నైవేద్యం గా సమర్పించారు.అనంతరం శ్రీ నాగులమ్మ అమ్మవారిని దర్శించుకొని పూజలు చేశారు.ఆలయ ప్రధాన పూజారి బాడిశ రామకృష్ణ స్వామీజీ తీర్థ ప్రసాదాలు అందజేశారు.




# సెక్రటియేట్ వేదికగానే భారీ కుంభకోణం!

- **మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్**

**పెద్దపల్లి, అక్టోబర్ 25 (డీడీ9 వార్త):**

సెక్రటియేట్ వేదికగానే భారీ కుంభకోణం జరిగిందని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ తీవ్ర ఆరోపణలు చేశారు. ఐటీ మంత్రి పేషీలో జరిగిన స్కాంపై ప్రభుత్వం వెంటనే ఎంక్వైరీ కమిటీ ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.... మంత్రిపేషీ అడ్డాగా కుంభకోణం నడుస్తోంది. అన్నతమ్ముళ్లు ఆఫీస్‌లు ఏర్పాటు చేసి వసూళ్లకు పాల్పడుతున్నారు. ఈ వ్యవహారంలో పాల్గొన్న వారందరికీ మంత్రివారి వాహన పాస్‌లు ఉన్నాయి. ఇంత పెద్ద స్కాంపై మీడియా స్పందించకపోవడం విచారకరం, అని పేర్కొన్నారు.

రఘురాంశర్మ కేసు, కళ్యాణ్‌రాజ్ ఎపిసోడ్, మంత్రిసోదరుడు వ్యాపారాలపై పుట్ట మధూకర్ ఘాటైన విమర్శలు చేశారు. కరీంనగర్, ఆదిలాబాద్, జగిత్యాల తదితర జిల్లాల్లో బినామీ కంపెనీల పేరుతో మోసాలు జరుగుతున్నాయని ఆయన ఆరోపించారు.

రామగుండం మెడికల్ కాలేజీ ఔట్‌సోర్సింగ్ నియామకాల్లోనూ పెద్ద ఎత్తున అవకతవకలు చోటుచేసుకున్నాయని తెలిపారు. ప్రభుత్వం, మీడియా ఈ అంశంపై నిశ్శబ్దంగా ఉండటం పెద్ద ప్రశ్నగా మారిందన్నారు.





# చింతిర్యాల రోడ్డుకు మోక్షం ఎప్పుడు మహాప్రభో!

- **బీఆర్ఎస్ నాయకులు వెన్న అశోక్ కుమార్ డిమాండ్**

**అశ్వాపురం, అక్టోబర్ 25 (డిడి9 వార్త):**

ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు కావస్తున్నా, అశ్వాపురం మండలంలోని చింతిర్యాల రోడ్డు దుస్థితికి మోక్షం కలగడం లేదని బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు, మాజీ ఉపసర్పంచ్ వెన్న అశోక్ కుమార్ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక ఎమ్మెల్యే అనేకసార్లు ఈ గ్రామానికి పర్యటనకు వచ్చినా, రోడ్డును చూసి కనికరించడం లేదని ఆయన మండిపడ్డారు. గత రెండు, మూడు సంవత్సరాల నుండి ఈ రోడ్డుపై ప్రయాణం చేయాలంటే సుమారు మూడు పంచాయతీల ప్రజలు తీవ్ర నరకయాతన పడుతున్నారని అశోక్ కుమార్ తెలిపారు. గర్భిణీలు, బాలింతలు, వృద్ధులు, రోగులు ఈ రోడ్డుపై ప్రయాణం చేయాలంటే నరకం చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కనీసం ఆటో వాళ్ళు సైతం ఈ రోడ్డుకు రావాలంటే భయపడి రావడం లేదని, ఏదైనా అత్యవసరమైతే ఆటోలు రాక ప్రయాణికులు ఎంతో ఇబ్బంది పడుతున్నారని వివరించారు.

ఇకనైనా పాలకపక్షం వారు, జిల్లా ఉన్నత అధికారులు ఈ రోడ్డు దుస్థితిని గుర్తించి, తక్షణమే రోడ్డు పనులు పూర్తి చేయించాలని ఆయన డిమాండ్ చేశారు. లేనిపక్షంలో గ్రామస్తులందరినీ కలుపుకొని భారీ ఎత్తున ధర్నా చేయుటకు కూడా వెనకాడబోమని వెన్న అశోక్ కుమార్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యువజన నాయకులు కుప్పిలి సామంత్, నిమ్మల సునీల్ పాల్గొన్నారు.

# గుర్తింపు సంఘం కృషి ఫలితంగా ట్రాన్స్ఫర్ ఆర్డర్లకు మోక్షం

- **సింగరేణి కార్మికుల విజయం — ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్‌కుమార్ వెల్లడి**

**పెద్దపల్లి, అక్టోబర్ 25 (డీడీ9 వార్త):**

సింగరేణి కార్మికుల ఆవేదనలకు పరిష్కారం లభించింది. సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) నిరంతర కృషి, యాజమాన్యంతో జరిగిన చర్చల ఫలితంగా శనివారం మొత్తం 114 మంది కార్మికులకు ట్రాన్స్ఫర్ ఉత్తర్వులు జారీ అయ్యాయని ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు.

సింగరేణిలో అమలులో ఉన్న ట్రాన్స్ఫర్ పాలసీని మార్పు చేయాలనే యూనియన్ డిమాండ్‌ను యాజమాన్యం అంగీకరించిందని ఆయన చెప్పారు. వ్యక్తిగత, మ్యూచ్వల్, స్పౌస్ మరియు హెల్త్ గ్రౌండ్‌ల ఆధారంగా ట్రాన్స్ఫర్‌లు జారీ చేయడం కార్మికులకు ఉపశమనం కలిగించిందని తెలిపారు. మూడు సంవత్సరాల సర్వీస్ నిబంధన వల్ల ఇంతవరకు మ్యూచ్వల్ ట్రాన్స్ఫర్‌లు ఆగిపోయాయని, ఏఐటీయూసీ యాజమాన్యంతో చర్చించి ఆ అడ్డంకిని తొలగించగలిగిందని కొరిమి రాజ్‌కుమార్ వివరించారు. ఇకపై స్పౌస్ కేసులు, హెల్త్ గ్రౌండ్ ట్రాన్స్ఫర్‌లు మరియు మూడు సంవత్సరాలు పూర్తయిన కార్మికులకు డైరెక్ట్ ట్రాన్స్ఫర్‌లు ఖాళీల ప్రాతిపదికన ఇవ్వబడతాయని తెలిపారు. సింగరేణి కార్మికుల దీర్ఘకాలిక డిమాండ్ నెరవేర్చడంలో గుర్తింపు సంఘం కీలకపాత్ర పోషించిందని, ఈ ట్రాన్స్ఫర్ ఆర్డర్లు ఏఐటీయూసీ కృషి ఫలితంగా సాధ్యమయ్యాయని ఆయన పేర్కొన్నారు.









# ఖని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్‌ఎస్‌ఎస్ వార్షికోత్సవం

**పెద్దపల్లి, అక్టోబర్ 25 (డీడీ9 వార్త):**

గోదావరిఖని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ సెల్ ఆధ్వర్యంలో శనివారం ఎన్‌ఎస్‌ఎస్ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి శాతవాహన విశ్వవిద్యాలయం ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం కోఆర్డినేటర్, యూనివర్సిటీ పీజీ కళాశాల ప్రిన్సిపల్ డా. మనోహర్ ప్రధాన అతిథిగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రతి విద్యార్థి కళాశాల జీవితం తన వ్యక్తిత్వ వికాసానికి పునాది కావాలని, ఎన్‌ఎస్‌ఎస్ సేవా కార్యక్రమాల ద్వారా నాయకత్వ లక్షణాలు, క్రమశిక్షణ, బాధ్యతా భావం పెంపొందించుకోవాలని సూచించారు. సభాధ్యక్షులు కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య జై కిషన్ ఓఝా మాట్లాడుతూ... కళాశాలలో అందుబాటులో ఉన్న ఎన్‌ఎస్‌ఎస్ ఎన్.సి.సి , లైబ్రరీ, క్రీడలు, సాంస్కృతిక కార్యకలాపాల వంటి కోకరీక్యులర్ వేదికలను ఉపయోగించుకుని విద్యార్థులు తమ ప్రతిభను చాటుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ నోడల్ ఆఫీసర్ డా. ప్రసాద్ బాబు, బాలికల జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ శ్రీ శంకర్ పటేల్, కళాశాల అధ్యాపకులు డా. కిరణ్మయి, డా. నరేష్, డా. శారద, లెఫ్టినెంట్ బి. తిరుపతి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వాలంటీర్లు నృత్యాలు, స్కిట్లు తదితర సాంస్కృతిక కార్యక్రమాలతో వార్షికోత్సవాన్ని ఉత్సాహంగా జరిపారు.

# పోడు రైతుల్లో గందరగోళం



- అశ్వాపురంలో పోడు భూముల సర్వేలు.
- KCR ఇచ్చిన పట్టాలు రద్దుకానున్నాయా? కొత్తవాటికి సర్వేనా? – కోడి అమరేందర్ యాదవ్

**అశ్వాపురం, అక్టోబర్ 25 (DD9 వార్త):**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలంలో పోడుభూముల సాగు రైతులు అయోమయంలో పడ్డారు. గత వారం రోజులుగా మండల పరిధిలో అటవీ శాఖ అధికారులు నిర్వహిస్తున్న సర్వేలు అస్పష్టంగా, వివరణ లేకుండా ఉండటంతో పోడు రైతులు గందరగోళానికి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సర్వేలపై బిఆర్ఎస్ పార్టీ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తుందని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో (కేసీఆర్) ఇచ్చిన పట్టాలను రద్దు చేసేందుకే ఈ సర్వేలు నిర్వహిస్తున్నారా, లేక ఇంకా పట్టాలు లభించని మిగిలిన పోడు రైతులకు పంపిణీ చేసేందుకు నిర్వహిస్తున్నారా అనే దానిపై రాష్ట్ర ప్రభుత్వం, అటవీ శాఖ అధికారులు వెంటనే స్పష్టత ఇవ్వాలని బిఆర్ఎస్ అశ్వాపురం మండల అధ్యక్షులు కోడి అమరేందర్ యాదవ్ డిమాండ్ చేశారు.

"వివరణ మరియు స్పష్టత లేని సర్వేలతో పోడు సాగు రైతులను అయోమయంలో పడేస్తున్న వైనం సరికాదనీ అన్నారు. ప్రభుత్వం వెంటనే ఈ విషయంపై వివరణ ఇవ్వాలి," అని ఆయన పేర్కొన్నారు. తమ సర్వేల ఉద్దేశం ఏమిటో తెలియక పోడు రైతులు ఆందోళన చెందుతున్నారని ఆయన తెలిపారు.

# సాగు చట్టాలపై రైతులకు అవగాహన





**చర్ల, తేగడ గ్రామం, అక్టోబర్ 25(డిడి 9 వార్త)**

రైతులకు సాగు చట్టాలపై అవగాహన కల్పించిన న్యాయవాది పరిటాల సంతోష్ కుమార్ భద్రాచలం మండల లీగల్ సర్వీసెస్ కమిటీ కం,జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ శివనాయక్ ఆదేశాలతో మేరకు న్యాయవాది పరిటాల సంతోష్ కుమార్ మండలంలోని తేగడ, గొమ్ముగూడెం, గ్రామాలలోని రైతులను కలిసి వారికి సాగు చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు దూక్కి దున్నే నాటి నుంచి పండించిన పంటను మార్కెట్లో అమ్మేదాకా వ్యవసాయానికి సంబంధించిన పలు చట్టాలు నియమాలు అమలులో ఉన్నాయని ఆయన అన్నారు. రైతులకు భూమి సమస్య ఉత్పన్నమైనప్పుడు, నాణ్యతలేని ఎరువులు నకిలీ పురుగు మందుల వల్ల నష్టం వాటిల్లినప్పుడు, పంటల బీమా అందనప్పుడు మార్కెట్లో మోసం జరిగినప్పుడు ఇలా పలు సందర్భాలలో రైతులకు సాగు చట్టాలు అవసరమవుతాయని ఆయన రైతులకు అవగాహన కలిగించారు. కాబట్టి రైతులందరూ సాగు చట్టాలను తెలుసుకొని వాటిని వినియోగించుకోగలిగితే సాగు సాఫీగా సాగుతుందని సమస్య వచ్చినప్పుడు పరిష్కారం చేసుకోవడానికి రైతు చట్టాలు ఎంతో ఉపయోగపడతాయని ఆయన రైతులకు వివరించారు.ఈ ఈ కార్యక్రమంలో మద్ది లక్ష్మీనరసింహారెడ్డి, గోగికార్ రామలక్ష్మణ్, ముసలి సతీష్ , లంక సాయిరాం, రైతులు మరియు మహిళా రైతులు పాల్గొన్నారు.

# ర్యాగ్ పిక్కర్ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలి

- డిప్యూటీ కమిషనర్ కార్మికుల పట్ల దురుసు ప్రవర్తన మార్చుకోకుంటే తీవ్ర పరిణమాలు తప్పవు
- ర్యాగ్ పిక్కర్‌లకు కనీస వేతనం రూ.26,000 ఇవ్వాలని డిమాండ్
- అధికార పార్టీకి అనుకూలంగా పనిచేసే కమిషనర్ కాదు – ప్రజలకు సేవ చేసే కమిషనర్ కావాలి!




**పెద్దపల్లి, అక్టోబర్ 25 (డీడీ9 వార్త):**

రామగుండం నగర పాలక సంస్థ పరిధిలో పనిచేస్తున్న ర్యాగ్ పిక్కర్ కార్మికులకు తక్షణమే ఉద్యోగ భద్రత కల్పించాలని, వారిని ఔట్‌సోర్సింగ్ సిబ్బందిగా గుర్తించాలనీ ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షుడు మద్దెల దినేష్ డిమాండ్ చేశారు.

శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ... ర్యాగ్ పిక్కర్స్ గత 24 ఏళ్లుగా ఇంటింటికీ చెత్త సేకరణ పనులు చేస్తూ తక్కువ వేతనాలతో జీవనోపాధి నెట్టుకుపోతున్నారని, కానీ అధికారుల నిర్లక్ష్య ధోరణి కారణంగా వీరు కనీస మానవ గౌరవాన్నీ పొందడం లేదని విమర్శించారు. డిప్యూటీ కమిషనర్ ప్రవర్తనపై ఆగ్రహం వ్యక్తం చేసిన దినేష్. "మహిళా కార్మికుల పట్ల దురుసుగా వ్యవహరించడం ఆపకుంటే తీవ్ర పరిణామాలు తప్పవు. ప్రభుత్వ వాహనాలను స్వప్రయోజనాల కోసం వాడటం కూడా ఆపాలి" అని హెచ్చరించారు. రామగుండం మున్సిపల్ సంస్థలో కొంతమంది అధికారులు దళారులతో కుమ్మక్కై డ్రైవర్, వార్డ్ అసిస్టెంట్ ఉద్యోగాలను రూ.8-9 లక్షలకు అమ్ముకుంటున్నారనే ఆరోపణలు ఉన్నాయనీ, వీటిపై ప్రభుత్వం సమగ్ర విచారణ జరపాలని ఆయన డిమాండ్ చేశారు. అదేవిధంగా, ర్యాగ్ పిక్కర్లను తరలించకుండా యథావిధిగా పని చేసే డివిజన్‌ల్లోనే ఉంచి, వారికి కనీస వేతనం రూ.26,000 చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ప్రస్తుత కమిషనర్ వ్యవహారం అధికారపార్టీకి అనుకూలంగా ఉందని, ప్రజలకు సేవ చేసే కమీషనర్ అవసరమని దినేష్ స్పష్టం చేశారు. రామగుండం మున్సిపల్ కార్యాలయంలో జరుగుతున్న అవినీతి, అక్రమాలపై త్వరలో ప్రజల పక్షాన పెద్ద ఉద్యమం చేపడతామని ఆయన హెచ్చరించారు.



# రామప్ప శిల్పకళా నైపుణ్యం అద్భుతం

- త్రిపుర ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్ చైర్మన్ హేమంత్ వర్మ .

**మంగపేట అక్టోబర్ 24 డిడి9వార్త**

రామప్పలోని ప్రతి ఒక్క శిల్పం ఆనాడు నిర్మించిన కాకతీయుల కళ నైపుణ్యానికి అద్దం పడుతుందని త్రిపుర ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్ చైర్మన్ హేమంత్ వర్మ పేర్కొన్నారు.వరంగల్ లో ఉన్న పర్యాటక క్షేత్రాలను వీక్షించడానికి రెండు రోజుల పర్యటనలో భాగంగా శనివారం త్రిపుర ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్ చైర్మన్ హేమంత్ వర్మ దంపతులు హన్మకొండ, నక్కల గుట్టలోని హరిత కాకతీయ హోటల్ కు విచ్చేసినారు . ముందుగా వారికి ఎన్పీడీసీఎల్ డైరెక్టర్ హెచ్ఆర్డి శ్రీ సి. ప్రభాకర్ పుష్ప గుచ్ఛముతో ఆహ్వానం పలికారు . అనంతరం ములుగు జిల్లాలోని వెంకటపురంలోని పాలంపేట గ్రామములోని రామప్ప దేవాలయాన్ని త్రిపుర ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్ సందర్శించారు . ముందుగా శ్రీ రామలింగేశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు. అనంతరం పూజారులు వారిచే శ్రీ రామలింగేశ్వర స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు . అనంతరం గైడ్ రామప్ప చరిత్రను వివరించారు . చైర్మన్ హేమంత్ వర్మ మాట్లాడుతూ రామప్ప శిల్పాలలో కళాత్మక వైభవం ఉట్టిపడుతున్నట్లు నిర్మించారని అన్నారు . యునెస్కో గౌరవం దక్కిన రామప్ప రాతిపై చెక్కిన ఇక్కడి శిల్పాల్లో జీవకళ ఉట్టిపడుతోందని పేర్కొన్నారు . చరిత్ర భవిష్యత్ తరాలకు ఎన్నో అంశాలను తెలియజేస్తుందని




చెప్పారు. జీవకళ ఉన్న శిల్పకళాకృతులకు మరో రూపమే రామప్ప అని కితాబు నిచ్చారు. ఎంతో ఘన చరిత్ర గల రామప్పను సందర్శించడం చాలా సంతోషంగా ఉందన్నారు. అనంతరం లక్నవరం సస్పెన్షన్ వంతెన పై విహరిస్తూ ప్రకృతి అందాలను ఆస్వాదించారు.

ఈ కార్యక్రమంలో ఎన్పీడీసీఎల్ డి .ఈ ఆపరేషన్ ములుగు పులుసం నాగేశ్వర్ రావు, ఏడిఈ వేణు గోపాల్ , విజిలెన్స్ ఎస్ఐ పురుషోత్తం, ఏ.ఈ రమేష్, కిషోర్ ,శ్రీనివాస్ పాల్గొన్నారు .

# ఎస్.ఐ.ఆర్. జాబితా పకడ్బందిగా తయారు చేయాలి

- **రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి.**
- **స్పెషల్ ఇంటెన్సీవ్ రివిజన్ పై సీఈఓ నిర్వహించిన వీడియో సమావేశంలో కలెక్టరేట్ నుండి పాల్గొన్న జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.**

**మంగపేట అక్టోబర్ 25 డిడి 9 వార్త**





ఎస్.ఐ.ఆర్. ఓటర్ జాబితా పకడ్బందిగా తయారు చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి అన్నారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పై జిల్లా కలెక్టర్ల తో రాష్ట్ర ఎన్నికల సంఘం సీఈఓ సి. సుదర్శన్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలు నుంచి జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ఈ వీసి లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ ఎస్.ఐ.ఆర్. నిర్వహణ కోసం చేపట్టిన ప్రిపరేటరీ కార్యాచరణలో పురోగతి ఉండాలని, 2002 లో చేసిన ఎస్.ఐ.ఆర్. తో 2025 స్పెషల్ సమ్మరీ రివిజన్ ఓటర్ జాబితా మ్యాపింగ్ ప్రక్రియను బూత్ స్థాయి అధికారుల సహకారం తీసుకొని వేగవంతంగా పూర్తి చేయాలన్నారు.

ఎస్.ఐ.ఆర్. నిర్వహణ కంటే ముందు ప్రతి పోలింగ్ బూత్ స్థాయిలో 2002 ఎస్.ఐ.ఆర్. డేటాను 2025 ఎస్.ఐ.ఆర్. డేటా తో కంపేర్ చేసుకోవాలని ఈ రెండు జాబితాలో కామన్ గా ఉన్న పేర్లు మినహాయించి 2002 తర్వాత ఓటరుగా నమోదైన వారి వివరాలను క్షేత్ర స్థాయిలో మరోసారి ధృవీకరించాల్సి ఉంటుందని అన్నారు. జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. మాట్లాడుతూ ఎస్.ఐ.ఆర్. మ్యాపింగ్ లో భాగంగా క్యాటగిరి 'ఏ' ని బి.ఎల్.ఓ. యాప్ ద్వారా ధృవీకరిస్తామని, క్యాటగిరి సి, డి లింక్ ప్రక్రియ పూర్తి చేస్తామని అన్నారు. ఈ.ఆర్.ఓ. కార్యాలయంలో ఇద్దరు బూత్ స్థాయి అధికారులను ప్రత్యేకంగా కేటాయించి శనివారం నాటికి మ్యాపింగ్ పూర్తి చేస్తామని అన్నారు.

ఈ సమావేశంలో రెవెన్యూ డివిజన్ అధికారి వెంకటేష్, తహసిల్దార్ విజయ భాస్కర్, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు సలీం, ఎన్నికల డిప్యూటీ తహసిల్దార్, తదితరులు పాల్గొన్నారు.



# భారత గడ్డపై సిపిఐ కి వందేళ్ళ చరిత్ర

- **భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) శతాబ్ది ముగింపు ఉత్సవాలు జయప్రదం చేయండి**
- **చర్ల మండల ప్రజలు ఆర్థికంగా విరాళాలు ఇచ్చి డిసెంబర్ 26న ఖమ్మం లో జరిగే CPI బహిరంగ సభను జయప్రదం చేయండి.**

**చర్ల, అక్టోబర్ 25 (డిడి 9 వార్త )**

చర్ల మండల కేంద్రంలో ఈరోజు శత జయంతి ఉత్సవాల ప్రచారంలో భాగంగా ఇంటింటికి సిపిఐ పార్టీ నాయకులు ప్రచారాన్ని నిర్వహిస్తూ మీయొక్క సహకారాన్ని విరివిరిగా అందించండి అని విరాళాల సేకరణ ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కల్లూరి వెంకటేశ్వరరావు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అడ్డగర్ల తాతాజీ, మండల కార్యదర్శి నూప పోతయ్య సహాయ కార్యదర్శి కోటి ముత్యాలరావు, చల్లా లక్ష్మీనారాయణ, సీనియర్ నాయకులు నూప తిరుపతిరావు, కోడి రెక్కల రాజారావు, ఎస్కే జాకీర్ హుస్సేన్, నూప రాము, మోట్ల రాజు, కుసం ప్రసాద్ తదితరులు ఈరోజు జరిగిన విరాళాల సేకరణ కార్యక్రమంలో పాల్గొన్నారు.







# నవీన్ యాదవ్ కు మద్దతుగా సీతక్క, మల్లు రవి ప్రచారం

**జూబ్లీహిల్స్,అక్టోబర్ 25 (డిడి9 వార్త ):**

జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఉప ఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ గారికి మద్దతుగా బోరబండ డివిజన్‌లో ముమ్మర ప్రచారం సాగింది. బోరబండ ఎలక్షన్ ఇంచార్జి, టీజీఐడీసీ చైర్మన్ మువ్వా విజయబాబు గారు, కార్పొరేటర్ ఎండి బాబా ఫసియుద్దీన్ గారి ఆధ్వర్యంలో బోరబండలోని అజామ్ నగర్ ప్రాంతాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రి ధనసరి సీతక్క,నాగర్‌కర్నూల్ ఎంపీ మల్లు రవి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలను వివరించారు. రాష్ట్రంలో సామాజిక న్యాయం, సంక్షేమం, అభివృద్ధి సమానంగా కొనసాగుతోందని, రాబోయే ఉప ఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ గారిని భారీ మెజారిటీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ శోభారాణి, ఖమ్మం డీసీసీబీ డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య, కార్పొరేటర్ ముస్తఫా, బాబా ఫసియుద్దీన్ గారి సతీమణి శ్రీమతి హబీబా సుల్తానా, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. బోరబండ ప్రాంత ప్రజలు సీతక్క, మల్లు రవి, విజయబాబు తదితర నాయకులకు ఘన స్వాగతం పలికారు.



# ఉపాధి హామీ పథకంలో రైతులకు మేలు

- **మునగ సాగు, ఫారంపాండ్లపై గ్రామసభల్లో అవగాహన**

**దుమ్ముగూడెం, అక్టోబర్ 25 (డిడి9 వార్త):**

జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో (ఎన్ఆర్ఈజీఎస్) భాగంగా రైతులకు ప్రయోజనం చేకూర్చే పనులపై దుమ్ముగూడెం మండలంలోని పలు గ్రామాలలో గ్రామసభలు నిర్వహించారు. నరసాపురం, అంజి పాక, నారాయణ రావుపేట, చిన్న నల్లబెల్లి, పాత మారేడు వాక, తూరు బాక గ్రామాలలో ఈ సభలు జరిగాయి.

ఈ సందర్భంగా ఉపాధి హామీ పథకంలో భాగంగా రైతులకు ఉపయోగపడే పనుల గురించి గ్రామస్తులకు వివరించడం జరిగింది. ముఖ్యంగా, ఉపాధి హామీ పథకం కింద చేపట్టే మునగ సాగు (ప్లాంటేషన్) గురించి ప్రత్యేకంగా తెలియజేశారు. మునగ సాగుకు దరఖాస్తు చేసుకునే విధానంపై అవగాహన కల్పించారు.

అంతేకాకుండా, ల్యాండ్ డెవలప్మెంట్ ఆక్టివిటీస్ (భూ అభివృద్ధి పనులు), ఫారం పాండ్ (వ్యవసాయ చెరువు) నిర్మాణాలకు సంబంధించి కూడా ప్రజలకు వివరించారు. ఈ ఫారం పాండ్లను కేవలం వ్యవసాయానికి నీటి నిల్వ కోసం కాకుండా, చేపల చెరువుగా కూడా ఉపయోగించుకొని అదనపు ఆదాయం పొందవచ్చని అధికారులు సూచించారు.

మునగ ప్లాంటేషన్, ల్యాండ్ డెవలప్మెంట్ ఆక్టివిటీస్ లేదా ఫారం పాండ్‌లకు సంబంధించి అర్హులైన రైతులు వెంటనే దరఖాస్తు చేసుకోవాలని ఈ సందర్భంగా తెలియజేశారు.

ఈ గ్రామసభలో సెక్రెటరీ యాకూబ్, ఇంజనీర్ రాజనరసింహ ఈసి తదితరులు పాల్గొని రైతులకు వివరాలు అందించారు. ఉపాధి హామీ పనులను సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.

# హాస్టల్స్ లో జరుగుతున్న అవకతవకల పై విచారణ జరపాలి

- **ఎస్ఎఫ్ఐ**

**నిజామాబాద్,అక్టోబర్ 25,(డిడి9 వార్త):**

హాస్టల్స్ లో జరుగుతున్న అవకతవకలపై విచారణ జరపాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రాజకొండ విష్ణు వర్ధన్, జనరల్ సెక్రటరీ పి. రాజు లు శనివారం జిల్లా న్యాయ సేవాధికార ఉదయ్ భాస్కర్ కు వినతిపత్రం అందజేశారు

నిజామాబాద్ జిల్లాలో ఉన్న అర్బన్ రూరల్ పరిధిలో గల ఎస్ సి,ఎస్ టి,మరియు బిసి వెల్ఫేర్ హాస్టల్స్ స్కూల్స్ రెసిడెన్షియల్స్ వంటి బాల బాలికల వసతి గృహాలలో కొన్ని అవకతవకలు జరుగుతున్నాయి అని రోజు వారి బోజన విషయంలో కూడా విద్యార్థులకు పథకాలు సక్రమంగా అమలవ్వడం లేదని పేర్కొన్నారు.

భోజన నాణ్యత సరిగా లేకపోవడం, కాస్మొటిక్స్ చార్జీలు ఇవ్వకపోవడం వంటి అంశాలు వెలుగు చూస్తున్నాయని తెలిపారు. అలాగే వార్డెన్లు కూడా సరైన సమయానికి హాజరు కావడం లేదన్నారు పిల్లలకు సరైన పోషకాహారం అందకపోవడం ఆందోళన కలిగిస్తున్నదని వారు వివరించారు. ఫుడ్ సేఫ్టీ అధికారి జి. నవిత పిలిపించి సమస్యను వివరించి స్వయంగా పరిశీలన జరిపాలని తగు చర్యలు తీసుకోవాలని కోరినట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘాల ప్రతినిధులు, సామాజిక సేవా సంస్థల సభ్యులు, అధికారులు పాల్గొన్నారు.



# 'ఎస్.ఐ.ఆర్' జాబితా పకడ్బందీగా సిద్ధం చేయాలి

- **రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి**



**భద్రాచలం, అక్టోబర్ 25 (డిడి9 వార్త)**

రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న స్పెషల్ ఇన్సెంటివ్ రివిజన్ (SIR) ప్రక్రియను అత్యంత ఖచ్చితంగా, పారదర్శకంగా పూర్తి చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి జిల్లా కలెక్టర్లను, ఐటీడీఏ (సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థ) పీఓలను ఆదేశించారు. శనివారం హైదరాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆయన జిల్లా కలెక్టర్లు మరియు పీఓలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఈఓ సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ, ఓటరు జాబితా తయారీ ఎన్నికల వ్యవస్థకు కీలకమైన అంశమని, అందులో ఎలాంటి పొరపాట్లకు తావు ఉండకూడదని స్పష్టం చేశారు. ప్రతి బూత్ స్థాయిలో అధికారులు బాధ్యతాయుతంగా పని చేయాలని, అర్హులైన ప్రతి ఓటరు పేరు జాబితాలో తప్పకుండా ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

ఈ సమావేశంలో ఐటీడీఏ పీవో, పినపాక రిటర్నింగ్ అధికారి బి. రాహుల్ మాట్లాడుతూ, ఎస్.ఐ.ఆర్ ప్రక్రియను సజావుగా నిర్వహించేందుకు బూత్ స్థాయి అధికారులకు ఇప్పటికే శిక్షణ కార్యక్రమాలు పూర్తి చేశామని తెలిపారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల ప్రకారం ఓటరు జాబితాలను పకడ్బందీగా తయారు చేసేందుకు చర్యలు చేపట్టామని, క్యాటగిరీ వారీగా మ్యాపింగ్ కూడా పూర్తి చేస్తున్నామని పేర్కొన్నారు.

ఈ సమీక్ష సమావేశంలో మణుగూరు ఏఈఆర్ఓ నరేష్ మరియు రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# గడ్డి మందు తాగి యువకుడి మృతి

**వాజేడు,అక్టోబర్,(డిడి9 వార్త):**

గడ్డి మందు తాగి యువకుడు మృతి చెందిన సంఘటన వాజేడు మండలంలో చోటుచేసుకుంది వివరాల్లోకి వెళితే ములుగు జిల్లా వాజేడు మండలం పేరూరు గ్రామానికి చెందిన తొట్ల గణేష్ అనే యువకుడు గడ్డి మందు తాగి మృతిచెందినట్లు స్థానికులు తెలిపారు,పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది.







# యువతలో సామాజిక అవగాహన గ్లోబలైజేషన్ పై శిక్షణా

**సికింద్రాబాద్, అక్టోబర్ 25 (డిడి 9 వార్త ):**

ఇండియన్ సోషల్ ఇన్స్టిట్యూట్ (బెంగళూరు) ఆధ్వర్యంలో సత్యోదయం రిట్రీట్ సెంటర్, తార్నాకలో మూడు రోజులపాటు జరిగిన "కార్పొరేటైజేషన్-ప్రైవటైజేషన్-గ్లోబలైజేషన్" అంశాలపై యువతకు అవగాహన శిక్షణా శిబిరం ఘనంగా జరిగింది. ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాల నుండి వచ్చిన యువతి-యువకులు ఈ శిక్షణలో పాల్గొన్నారు.

ఈ శిబిరానికి ప్రధాన నిర్వాహకుడైన ఇండియన్ సోషల్ ఇన్స్టిట్యూట్ ఆంధ్ర-తెలంగాణ రాష్ట్రాల కోఆర్డినేటర్ అడ్వకేట్ జి. కరుణారావు మాట్లాడుతూ యువత ప్రస్తుత కాలంలో ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, మారుతున్న సామాజిక-ఆర్థిక పరిస్థితులకు అనుగుణంగా ఉండాలని సూచించారు. రీసోర్స్ పర్సన్లు వివరించిన అంశాలను జీవితంలో అన్వయించుకోవడం ద్వారా తమతోపాటు కుటుంబం, సమాజం, సంఘాల అభివృద్ధికి తోడ్పడాలని ఆయన పిలుపునిచ్చారు.

వీర్ నారి చాకలి ఇలమ్మ మహిళా విశ్వవిద్యాలయం రాజకీయ శాస్త్ర విభాగం డాక్టర్ ఎ. శంకర్ మాట్లాడుతూ ప్రపంచీకరణ యువతకు కొత్త ఉద్యోగ అవకాశాలను తెస్తుందని, అదే సమయంలో స్థానిక ఉద్యోగాలపై పోటీని పెంచుతోందని తెలిపారు. గ్రామీణ యువత ఇప్పుడు ప్రపంచ మార్కెట్లను చేరుకునే స్థాయికి చేరిందని, అయితే సాంస్కృతిక మార్పులు కూడా వేగంగా చోటుచేసుకుంటున్నాయని అన్నారు. మారుతున్న సాంకేతికత, ఉద్యోగ మార్కెట్‌లకు యువత సజావుగా అనుగుణంగా మెలగాలని సూచించారు.

వరంగల్‌లోని జన శిక్షణ సంస్థాన్ డైరెక్టర్, రాష్ట్ర సమన్వయకర్త ఖాజా మసియుద్దీన్ మాట్లాడుతూ కార్పొరేషన్లు పెట్టుబడి, సాంకేతికతతో గ్రామీణాభివృద్ధికి తోడ్పడగలిగినా చిన్న రైతులు, స్థానిక వ్యాపారాలకు అవి హాని కలిగించే అవకాశం ఉందన్నారు. స్థిరమైన అభివృద్ధి కోసం గ్రామీణ సమాజాలు పర్యావరణ పరిరక్షణతో ఆర్థిక వృద్ధిని సమతుల్యం చేసుకోవాలని సూచించారు.

ఉస్మానియా విశ్వవిద్యాలయం సోషియాలజీ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ రామ్ షెపర్డ్ మాట్లాడుతూ పట్టణ ప్రాంతాల్లో ఎక్కువ మౌలిక సదుపాయాలు, ఉద్యోగావకాశాలు ఉన్నప్పటికీ గ్రామీణ ప్రాంతాల్లో దగ్గరి సామాజిక బంధాలు, సాంప్రదాయ జీవనశైలులు ఉన్నాయని తెలిపారు. పట్టణీకరణ వలసలు, సాంస్కృతిక మార్పులకు దారితీస్తుందని, సమతుల్య అభివృద్ధి కోసం గ్రామీణాభివృద్ధి అవసరమని చెప్పారు.

హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి చెందిన డాక్టర్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ కేంద్ర బడ్జెట్-2025 మౌలిక సదుపాయాల అభివృద్ధి, గ్రామీణ వృద్ధిపై దృష్టి సారించిందని తెలిపారు. ఆర్థిక వృద్ధి పెంపు, జీవనోపాధి మెరుగుదల దీని ప్రధాన లక్ష్యాలని పేర్కొన్నారు.

డాక్టర్ సత్యం పిల్లల హక్కుల ప్రాధాన్యతను వివరించారు. పిల్లలు దుర్బల వర్గానికి చెందినవారని, వారి భద్రత, శ్రేయస్సు ప్రతి సమాజం బాధ్యతగా తీసుకోవాలని సూచించారు. పిల్లలకు సరైన సంరక్షణ, మద్దతు అందించాల్సిన అవసరముందని తెలిపారు.

శిబిరంలో పాల్గొన్న యువత ఉత్సాహంగా వివిధ చర్చలు, గ్రూప్ యాక్టివిటీల్లో పాల్గొన్నారు. చివరగా శిక్షణలో పాల్గొన్న వారికి సర్టిఫికెట్లు పంపిణీ చేశారు.

# గిరిజన చిన్నారుల విద్యపై ఐటీడీఏ పీవో ఆగ్రహం

- **తెలుగు, ఇంగ్లీషులో పేర్లు కూడా రాయలేని స్థితిపై ఆందోళన**

**దుమ్ముగూడెం, అక్టోబర్ 25 (డిడి 9 వార్త)**

గిరిజన సంక్షేమ శాఖ పాఠశాలల్లో చిన్నారులకు విద్యను బలోపేతం చేయడానికి ఎన్నో సంస్కరణలు చేపట్టినప్పటికీ, ఉపాధ్యాయులు ప్రత్యేక బాధ్యత వహించకపోవడం వల్ల కనీసం పిల్లలు తెలుగు, ఇంగ్లీషులో తమ పేర్లు కూడా సరిగా రాసుకోలేని దుస్థితి ఉందని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. శనివారం నాడు దుమ్ముగూడెం మండలంలోని పెద్దనల్లబల్లి, గడ్డురుగట్ట గిరిజన సంక్షేమ శాఖ జీపీఎస్ పాఠశాలలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పీవో రాహుల్ పిల్లల చేత బోర్డుపై అక్షరమాల, అధికారుల పేర్లను రాయించారు. పిల్లలు సరిగా రాయడం, చదవడం పట్ల బాగా వెనుకబడి ఉన్నారని గమనించారు. కనీసం అక్షరమాలకు సంబంధించిన అక్షరాలను కూడా తప్పులు లేకుండా రాయలేకపోవడం, ఇంగ్లీష్ పదాలు సరిగా రాయకపోవడం, బాలశిక్ష పుస్తకాలలోని పాఠ్యాంశాలను చదవడంలో కొందరు పిల్లలు వెనుకబడి ఉండటం ఆయన దృష్టికి వచ్చింది.

ముఖ్యంగా, ఐటీడీఏ ద్వారా పంపిణీ చేసిన 'ఉద్దీపకం2' వర్క్ బుక్ నిర్వహణ సక్రమంగా లేకపోవడంపై ఉపాధ్యాయులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉద్దీపకం వర్క్ బుక్‌లోని సులభమైన పదాలు కూడా పిల్లలు చెప్పలేకపోతున్నారని, దీనికి ఉపాధ్యాయులే కారణమని పేర్కొన్నారు. పిల్లలు రాసే పదాలు తప్పులు లేకుండా సక్రమంగా రాసేలా చర్యలు తీసుకోవాలని, ఇకముందు 'ఉద్దీపకం2' వర్క్ బుక్ నిర్వహణను తప్పనిసరిగా సక్రమంగా నిర్వహించాలని సంబంధిత ఉపాధ్యాయులకు పీవో రాహుల్ సూచించారు.

ఐటీడీఏ పంపిణీ చేసిన ఉద్దీపకం వర్క్ బుక్స్ నిర్వహణను ఉపాధ్యాయులు సరిగా చేయించకపోవడం వల్లే పిల్లలు సరిగా చదవలేక, రాయలేక పోతున్నారని, అక్షరాలను కూడా సరిగా రాయలేకపోతున్నారని ఆయన అన్నారు. ఉపాధ్యాయులు తప్పనిసరిగా ఇంగ్లీషు, గణితంకు సంబంధించిన ఉద్దీపకం వర్క్ బుక్స్‌ను పిల్లల చేత రాయించాలని ఆదేశించారు. సంబంధిత ఎస్‌సీఆర్‌పీల (SCRPs) పర్యవేక్షణ కూడా సక్రమంగా ఉండాలని, జీపీఎస్ పాఠశాలల్లో ఉపాధ్యాయులు పిల్లలకు ఏ విధంగా బోధిస్తున్నది పరిశీలించాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు

